## డోర్నకల్ లో మహాత్మ జ్యోతి బాపూలే కి నివాళులర్పించిన బిఎస్పి నాయకులు



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ మండల నాయకులు కొంగ్రు అరుణ్ అధ్యక్షతన డోర్నకల్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వవర్ధంతి కార్యక్రమాన్ని, నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ ఎల్.విజయ్ కాంత్ పాల్గొని జ్యోతిబా పూలే గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూభారతదేశంలో అస్పృశ్యత అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి, అణచివేయబడ్డ వర్గాలకు చదువు చెప్పిన మహాత్ముడు మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. అదేవిధంగా సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసి మహిళలకు విద్యను అందించిన భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయుడు అని తెలిపారు. కుల వివక్షత,అంటరానితనం, బ్రాహ్మణిజంపై పోరాడి మహిళలకు మొట్టమొదటిసారిగా విద్యనందించిన ఘనత వారికే దక్కుతుందని ఆయన తెలిపారు. సతీష్ సాగమనానికి వ్యతిరేకంగా పోరాటం చేసి భర్త చనిపోయిన మహిళలకు విద్యను అందించి ఎంతోమందికి ఆదర్శప్రాయుడని తెలియజేశారు. అదేవిధంగా ఆల్ ఇండియాఅంబేద్కర్ యువజన సంఘం మహబూబాద్ జిల్లా అధ్యక్షులు మంగు రాజ్ కుమార్ మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదటి బహుజన ఉద్యమ నాయకులు గొప్ప గొప్ప సంఘసంస్కర్త, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి గురువుగా పేరుపొందిన మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో బహుజనులందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు, చిలక బత్తిని మాణిక్య రాజ్, జిల్లా ఉపాధ్యక్షులు జరుపుల రాము కోట వేణు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వం కోసం పోరాడిన యోధుడు జ్యోతి రావుపూలే.

ఏ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య.




భూపాలపల్లి ,నవంబర్28(వుదయం ప్రతినిధి): భారత దేశంలోని పజల సమానత్వం కోసం మరియు సమ సమాజ స్థాపనకై సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన పోరాట యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని లితెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 134వవర్ధంతివేడుకలను మండల ప్రధాన కార్యదర్శి మ్యాదరి సునీల్ అధ్యక్షతన ఘనంగా పూలే చిత్రపటానికి ఏ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ ..ఆయన జీవిత కాలం సామాజిక సమానత్వం కోసం పోరాడారని తెలిపారు. బాల్యం లో అనుభవించిన దుర్భర జీవితం అగ్రకుల బ్రాహ్మణుల వివక్షతను ఆలోచన పరుడిగా మార్చాయని 19వ శతాబ్దపు చీకటి రోజుల్లో బ్రాహ్మణీయ కులతత్వపు కోరల్లో చిక్కి శల్యమై పోతున్న అణగారిన వర్గాలలో కుల నిర్మూలన దృక్పదాన్ని బోధించి అగ్రకుల దోపిడీ వర్గానికి వ్యతిరేకంగా అట్టడుగు వర్గాలను , సామాజిక విప్లవః దిశగా మేల్కొపిన తొలి సామాజిక విప్లవ చైతన్య మూర్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని , చెప్పారు. మన భారత దేశంలో స్త్రీ విద్యకు అంకురార్పణ చేసిన వ్యక్తి జ్యోతి రావు పూలే అన్నారు మొదటి సారి స్త్రీలకు పాఠశాలలను నెలకొల్పి భార్య సావిత్రి భాయి పూలేను ఈ దేశంలో మొదటి ఉపాధ్యాయురాలిగా వారికి విద్యను అందించిన గొప్ప మేధావి అన్నారు. కరడుగట్టిన సామాజిక కట్టుబాట్లను తీవ్రంగా వ్యతిరేకించి వాటి నిర్మూలనకు జీవితాంతం పరితపించాడని చెప్పారు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం వారి అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని తెలిపారు వారు ఇరువురు తమ జీవితాలను త్యాగం చేసిన గొప్ప త్యాగమూర్తులన్నారు వారు దేశానికి చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. నేటి యువత వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ మండల సహాయ కార్యదర్శి కనకం తిరుపతి మండల నాయకులు పుల్ల ప్రతాప్ గురుకుంట్ల కిరణ్ పాముకుంట్ల చందర్ ఆరెపెల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వజ్రాయుధం లాంటిది జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ



నాగర్ కర్నూల్ నవంబర్ 28(వుదయం ప్రతినిధి) ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకీలకమని,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించి ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ అన్నారు. గురువారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదుపై అవగాహన కల్పించేందుకు డిఆర్డిఏ అధికారులు నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులతో కలిసి రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుంచి శ్రీపురం చౌరస్తా వరకు రన్ నిర్వహించారు. అనంతరం నోడల్ అధికారి మాట్లాడుతూ.. 18 ఏళ్ల వయసుపై బడిన యువకులు ఓటు హక్కును పొందాలన్నారు. ప్రజలకు ఓటు అనేది ఒక వజ్రాయుధమన్నారు. ఓటుహక్కును రాజ్యాంగం మనకు కల్పించిన హక్కన్నారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ తహసిల్దార్ తబిత, ఎంపీడీవో కోటేశ్వరరావు, భాస్కర్ రెడ్డి డిఆర్డిఏ అధికారులు అరుణ దేవి సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఛైర్మన్ గా రాంబాబు

జనగామ, నవంబర్ 28(ఏ.ఎం.ఎస్): జనగామ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నూతన గ్రంథాలయ ఛైర్మన్ గా మారుజోడు రాంబాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాంబాబును అభినందించారు. పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని కడియం శ్రీహరి తెలిపారు.

## దీక్షా దివాస్ ను జయప్రదం చేయండి

భద్రాచలం, నవంబర్ 28(ఏ.ఎం.ఎస్): బోనకల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఖమ్మం మాజీ జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శుక్రవారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్ష దివాస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థులతో చెలగాటమాడుతున్న నర్సింగ్ కళాశాల :ఫీజులు కట్టాలని విద్యార్థులను వేధిస్తున్న కళాశాల యాజమాన్యం

### ఆత్మహత్యాయత్నంకి ప్రయత్నించిన అస్సాం విద్యార్థిని.



కోదాడ,నవంబర్ 28(వుదయం):అస్సాం రాష్ట్రానికి చెందిన విద్యార్థిని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన కోదాడ పట్టణంలోని స్నేహ నర్సింగ్ కళాశాలలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది.బాధితులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..అస్సాం రాష్ట్రానికి చెందిన నర్గెస్ పర్బిన్ అనే యువతి స్నేహ నర్సింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం హాస్టల్లో ఉండి చదువుతుంది.కాగా కళాశాల యాజమాన్యం ఫీజు చెల్లించాలని ఇబ్బందులు గురి చేసారని ఆ వేధింపులు తట్టుకోలేక హ్యాండ్ శానిటైజర్ తాగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.కళాశాల యాజమాన్యానికి ఏదైనా విద్యార్థుల సమస్యలు ఉండి ఎదురు మాట్లాడితే ఇష్టం వచ్చినట్లు దూషిస్తున్నారని తెలిపారు.అసలే అమ్మాయిలం సరైన సౌకర్యాలు కళాశాలలో,హాస్టల్ లో లేక నానా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.కాగా కళాశాలలో విద్యార్థిని శానిటైజర్ బుధవారం రాత్రి తాగడంతో హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి వార్డెన్ తీసుకొని వచ్చారు.అప్పటి నుండి ట్రీట్మెంట్ జరుగుతూనే ఉంది.కానీ యాజమాన్యం మాత్రం పత్తా లేకుండా పోవడంతో బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు.దీనిపై టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు రాగా టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి కళాశాలను సందర్శించి విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలను సహ విద్యార్థులను అడిగి తెలుసుకొని బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని తెలిపారు.దీనిపై కళాశాల యాజమాన్యాన్ని వివరణ అడగగా కళాశాల ఫీజు అడిగడం వలన ఈ విధంగా చేసుకుంది అని తెలిపారు.

## విలేకర్ పేరు చెప్పి మండలంలో హల్ చల్ చేస్తున్నా సూర్య విలేకరి యం ఏ. వహిద్.

**మండలంలో ఏ విలేకరిపై జరగని దాడులు ఇతనిపై పలుమార్లు జరిగాయి అయినా మారని బుద్ధి!.**
**మండలంలో భూ దందాలో అక్రమ రేషన్ విషయంలో బెల్ట్ షాపులలో వ్యభిచార గృహాలలో ఇతనిది అందే వేసిన చెయ్యనా?**
**నేను ఫోను కొడితే ఎమ్మెల్యే సైతం సర్పంచ్ బీఫామ్ నాకే సీల్ కవర్లో పెట్టి పంపిస్తాడు.**
**పోలీస్ కానిస్టేబుల్ లను ఎస్సైలనే ఆట ఆడుకునే వ్యక్తిని నేను నువ్వెంత రా! అంటూ గిరిజన యువకుడి పై దాడి.**
**ఇతనిపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ అట్రాసిటీ కేసు ఆటెంటు మర్డర్ కేసు బుక్ అయినట్టు మండలంలో ప్రచారం.? నిజమేనా?**
**ఇతనిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలని కోరుతున్న మండల ప్రజలు.**



చెన్నారావుపేట ,నవంబర్28(వుదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండలంలోని అక్కల్ చేడ గ్రామానికి చెందిన ఎంఏ వహీద్ అనే విలేకరి మొదటి నుండి ఇప్పటివరకు అసాంఘిక కార్యక్రమాలు చేసేవారితో సన్నితంగా ఉంటూ తప్పుడు వార్తలు రాస్తూ ప్రజాప్రతినిధులను, అధికారులను, బెల్ట్ షాపులను, అక్రమ రేషన్ వ్యాపారం చేస్తున్న మిల్లర్లను, ప్రజాసంఘాల నాయకులను బ్లాక్ మెయిల్ చేస్తూ భూ దందాలలో తనదైన శైలిలో తలదురుస్తూ జనాలను భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ వసులకు పాల్పడుతూ నిత్యం సెటిల్మెంట్ కుదిరించుకున్న వారితో మందు తాగుతూ అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న విషయాన్ని పసిగట్టి అక్కల్ చేడ గ్రామానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి వాయిల్ బరిగెలతో ఇపు చింతపండు చేసిన జల్లి గ్రామానికి చెందిన మరో ప్రజా ప్రతినిధి గ్రామ చెరువు కట్ట నుండి చెన్నారావుపేట మండల కేంద్రంలోని నెంబర్ వన్ కాలనీ వరకు బట్టలిప్పి బజారులో చితకబాదుకుంటూ ఉరికిచ్చి ఉరికిచ్చి కొట్టినా! వ్యభిచార గృహాలలోకెళ్లి నేను విలేకరిని అంటూ బెదిరింపులకు పాల్పడితే ఆ గృహాలకు చెందినటువంటి మహిళలందరూ తగలబడి చెప్పులు చీపురులతో కొట్టినా! విషయము అప్పుడు పత్రికలలో బహిర్గతమైనా మండలంలోని ఒక రైస్ మిల్ యజమాని రెండు రోజులు తన మిల్లులో బంధించి చితకబాదిన మారని బుద్ధి ప్రస్తుతం చెన్నారావుపేట మండలంలోని అక్కల్ చేడ గ్రామంలో తనకు స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తరఫున తనకు ఫోన్ చేస్తే సర్పంచ్ బిఫాం నా పేరు పై సీల్ కవర్లో పెట్టి పంపిస్తాడు అంటూ అదే గ్రామానికి చెందిన ఓ గిరిజన యువకుడిని మందు తాగుదాం రమ్మంటూ అక్కల్ చెడ వెంచర్ లోకి పిలిచి నీవు సర్పంచ్ అభ్యర్థిగా ఉంటావా మా తాత వెనుకట సర్పంచిగా చేసి గ్రామాన్ని అభివృద్ధి పరిచాడు ఇప్పుడు నేను ఐదు సంవత్సరాలు సర్పంచిగా ఏలుతానని నేను వారం రోజుల నుండి ముదిరాజ్ గిరిజనులకు జరిగిన పంచాయతీని పది రోజుల నుండి పోలీస్ కానిస్టేబుళ్లను ఎస్ఐని బెదిరించుకుంటూ వాయిదాలు వేయించుకుంటూ వస్తుంటే ఈ ఒక్కరోజు పంచాయతీకి వచ్చి పరిష్కరిస్తావా? నువ్వు ఎంత రా !అంటూ కులం పేరుతో లంబాడంటూ దూషిస్తూ అనరాని మాటలు అంటూ దాడి చేయడం జరిగింది. ఈ విషయం పై గిరిజనుడు వందకు ఫోన్ చేయగా స్థానిక పోలీసులు వచ్చి గిరిజన యువకుడిని కాపాడారంటూ మండలంలో భారీ ఎత్తున ప్రచారం జరుగుతుంది .ఇంత అగైత్యానికి పాల్పడుతున్న ఇలాంటి విలేఖరి పై రౌడీషీట్ ఓపెన్ చేసి మరోసారిగా విలేఖరిగా చలామణి కాకుండా ప్రయత్నం చేసేలా పోలీస్ మరియు న్యాయ వ్యవస్థలు తీర్పు ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని రాష్ట్ర ఇన్స్పైర్ ప్రోగ్రాం కు ఎంపిక.

విద్యార్థిని అభినందించిన ప్రధానోపాధ్యాయులు ఆలూరు రామచంద్ర.



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 28.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాదన్నపేటలో 9వ తరగతి చదివుతున్న విద్యార్థిని సుంచు శ్రీవాణి రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ ప్రోగ్రాం కు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలూరు రామచంద్రు తెలిపారు. జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ కార్యక్రమం శివాని పబ్లిక్ స్కూల్లో పాఠశాల విద్యాశాఖ వరంగల్ ఆధ్వర్యంలో నవంబర్ 26 నుండి 28 వరకు నిర్వహించారన్నారు. ఈ ఇన్స్పైర్ ప్రదర్శనలో 148 ప్రదర్శనలతో జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా అందులో 14 ప్రదర్శనలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారన్నారు. వాటిలో మాదన్నపేట పాఠశాల విద్యార్థిని సుంచు శ్రీవాణి ఎంపిక అవ్వడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలూరి రామచంద్రు మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. శ్రీవాణి గైడ్ టీచర్ అర్చన మేడం కి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీవాణి తయారుచేసిన ఎగ్జిట్ వర్షాకాలంలో ఎక్కువ బట్టలను తక్కువ సమయంలో సులభంగా ఆరబెట్టడం ప్రదర్శనను చాలా చక్కగా వివరించారు. డివైస్ ఫర్ డ్రైవింగ్ మోర్ క్లోత్స్ ఇన్ షార్ట్ టైం డ్యూరింగ్ రేని సీజన్ తక్కువ ఖర్చుతో ఈ ప్రదర్శనను నిర్వహించడం అభినందనీయమని మరియు రాష్ట్రస్థాయికి ఎంపిక ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## చిన్నారులకు నో సోషల్ మీడియా

సిడ్నీ: 16 ఏండ్ల కంటే తక్కువ వయసున్న చిన్నారులకు సోషల్ మీడియా వినియోగాన్ని నిషేధించిన విషయంలో ఆస్ట్రేలియా ఒక అడుగు ముందుకేసింది. పార్లమెంటు దిగువ సభలో ఈ బిల్లు ఆమోదం పొందింది. బిల్లు ఆలస్యం విషయంలో గూగుల్, ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాలు ప్రయత్నాలు చేసినా.. దిగువ సభ మాత్రం ఆమోదించటం గమనార్హం. ఈ బిల్లుకు ఆస్ట్రేలియా పార్లమెంటులోని ప్రతినిధుల సభలో 102 మంది సభ్యులు మద్దతివ్వగా, 13 మంది వ్యతిరేకించారు. ఈ బిల్లుకు మేజర్ పార్టీలు మద్దతు పలికాయి. ఈ బిల్లు ప్రకారం.. 16 ఏండ్ల లోపు వయసున్న చిన్నారులు సోషల్ మీడియా ఖాతాలు కలిగి ఉండటాన్ని నిరోధించే విషయంలో విఫలమైతే.. ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్, ఫేస్‌బుక్, స్నాప్‌చాట్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాలు 50 మిలియన్ ఆస్ట్రేలియా డాలర్ల వరకు జరినామా చెల్లించాల్సి ఉంటుంది. బిల్లు అమలు తర్వాత పెనాల్టీలను ఎదుర్కొనే ముందు.. వయో పరిమితులను అమలు చేయటానికి సోషల్ మీడియా కంపెనీలకు ఒక సంవత్సరం సమయం ఉంటుంది. పిల్లలకు సోషల్ మీడియా నిషేధంపై ఆస్ట్రేలియాలో మిశ్రమ స్పందన లభిస్తున్నది. బ్యాన్ మంచిదేనని కొందరు అంటుండగా.. నిషేధం చిన్నారులను ఒంటరి చేస్తుందనీ, డార్క్ వెబ్‌కు వారు ఆకర్షితులవుతారని కొందరు విమర్శకులు అంటున్నారు.

## కుష్టి వ్యాధి నిర్మూలన సర్వేకు ఐఇసి మెటీరియల్స్ పంపిణీ.!

### – జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు




వరంగల్, నవంబర్ 28(వుదయం జిల్లా ప్రతినిధి): డిఎంహెచ్ఓ కార్యాలయం మీటింగ్ హాల్లో లెప్రసీ అవగాహన, కేసుల నిర్ధారణ పై జిల్లాలోని నోడల్ సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చారు. జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమం వరంగల్ జిల్లాలో డిసెంబర్ 2 నుండి 15 డిసెంబర్ వరకు ఉదయము 6 గంటల నుండి 9 గంటల వరకు ఇంటింటి సర్వే ఆశా కార్యకర్తలు ,ఆరోగ్య కార్యకర్తలు ,ఆరోగ్య సిబ్బంది ద్వారా చేయడం జరుగుతుందని తెలిపారు .ప్రజలు స్వచ్ఛందంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో సహకరించి ఒంటిపైన పాలిపోయిన , రాగి రంగులో, స్పర్శ జ్ఞానం లేని మచ్చలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి చూపించాలని, చెవి వెనక, ముంజేతులు, కాళ్లు ఉపరితల నరుములు, చెవివేలుపల నూనె రాసినట్లు బొడిపెలు ఉన్నచో, పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు తగిన చికిత్సలు తీసుకోవాలని కోరారు. కుష్టి వ్యాధి పెద్ద రోగం కాదని మనం చేసిన పాపాల వల్ల వచ్చిందని గాని, శాపం వల్ల వచ్చిందని అని భావించవద్దు, కుష్టి వ్యాధి మైకోబాక్టీరియం లెప్రి అనే బ్యాక్టీరియా వలన వస్తుందని ఇది అన్ని రోగములవలనే నయమవుతుందని తెలిపారు. కుష్టి వ్యాధితో బాధపడుతూ అంగవైకల్యం కలిగిన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలతో సరిచేసి నయం చేయవచ్చునని, ప్రజలంతా సహకరించి తమ వ్యాధులకు తగిన చికిత్సలు చేయించుకోవాలని కోరారు . శిక్షణానంతరం సర్వేకు సంబంధించిన ఐఇసి మెటీరియల్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్, ఫిజియోథెరపిస్టు డాక్టర్ నరసింహారెడ్డి, డిపిఎం ఓ లు వెంకన్న ,అనుపమ రెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నోడల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పించిన... గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ సంఘం సభ్యులు



(గద్వాల నవంబర్ 28 వుదయం ప్రతినిధి) మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని క్రిష్ణవేణి చౌరస్తా నందు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి గద్వాల పట్టణ తెలుగు ముదిరాజ్ సంఘం టౌన్ అధ్యక్షుడు వంట భాస్కర్ ఆధ్వర్యంలో కలిసి పూలవమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగు ముదిరాజు టౌన్ అధ్యక్షుడు వంట భాస్కర్ మాట్లాడుతూ జాతి వివక్ష లేని సమసమాజ స్థాపన కోసం జీవితం మొత్తాన్ని అంకితం చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు ముదిరాజ్ సంఘం సభ్యులు జిల్లా యూత్ ప్రెసిడెంట్ పాండు, వంట భాస్కర్ టౌన్ అధ్యక్షుడు, టి ఎన్ ఆర్ జగదీష్ తాలూకా తెలుగు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, తెలుగు ముదిరాజ్ జిల్లా సెక్రెటరీ కొత్తపల్లి ఆంజనేయులు అలియాస్ అంజి జిల్లా తెలుగు ముదిరాజు గౌరవ సలహాదారులు (రాంబో )లక్ష్మన్న, చేపల దౌలన్న, విష్ణు ప్రియ హొటల్ కౌన్సిలర్ దౌలు, టి శ్రీను కౌన్సిలర్, గోవింద్, టౌన్ ఉపాధ్యక్షుడు మధు చెన్నకేశవ మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు వెంకట్ రాములు, డప్లేటి నరసింహ టౌన్ ప్రధాన కార్యదర్శి, సుంకులమ్మ మెట్టు కృష్ణ , టి ఆర్ కృష్ణ, కేకే వెంకటన్న జిల్లా సంఘం నాయకులు, తెలుగు ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు కబీర్దాస్ నర్సింలు, జిల్లా జాయింట్ సెక్రెటరీ నెంబర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రా మామిడి హారాల సేకరణలో అదితి రావ్ హైదరీ



గార్లాండ్ – ఫెస్టివ్ 2024 సేకరణ నుండి రా మామిడి అప్సర కుర్తాలో అదితి రావ్ హైదరీ కనువిందు విలాసవంతమైన సిల్క్ శాటిన్‌తో రూపొందించబడిన, కుర్తా మౌర్య సామ్రాజ్యం యొక్క దండలతో కూడిన విగ్రహాలను పునర్నిర్మించే క్లిష్టమైన ఎంబ్రాయిడరీని కలిగి ఉంది. క్యాస్కేడింగ్ జర్దోజీ, నక్షి, మోటీ మెటల్ సీక్విన్స్ లోతైన వి –నెక్‌ను అందంగా ఆవరించి, గొప్ప ఆకృతిని పరిమాణాన్ని జోడిస్తుంది. గార్లాండ్ సేకరణ నుండి వర్గ పంత్‌తో జత చేయబడింది, ఈ సమిష్టి సాంప్రదాయం, ఆధునికతను సంపూర్ణంగా మిళితం చేస్తుంది, ఇది పండుగ వేడుకలకు అనువైన ఎంపిక.గార్లాండ్ సేకరణ దండలు, ఆశీర్వాదాల చిహ్నాలు, ప్రేమ పవిత్రమైన వాటి యొక్క లోతైన సాంస్కృతిక ప్రాముఖ్యతను జరుపుకుంటుంది. పచ్చి మామిడి ఈ శక్తివంతమైన చిహ్నాన్ని స్కేల్ ఫారమ్ ద్వారా తిరిగి అర్థం చేసుకుంటుంది, పూల టోరన్‌లు, అల్లిన మాలాలు మౌర్య శిల్పం నుండి ప్రేరణ పొందింది. ఈ సేకరణలో గుల్కంద్ రాణి, రేకుల గులాబీ, మొగ్రా తెలుపు పచ్చి మామిడి ఆకులు వంటి శక్తివంతమైన రంగులు ఉన్నాయి–బ్రోకేడ్ కాంట్రాస్ట్ కలర్ అప్లిక్యూపై సున్నితమైన ఎంబ్రాయిడరీ ద్వారా ప్రాధాన్యత ఇవ్వబడింది. ఈ అంశాలు జానపద సంప్రదాయాలు సమకాలీన రూపకల్పన రెండింటినీ హైలైట్ చేస్తాయి.

## మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



ఖానాపూర్,నవంబర్ 28(వుదయం విలేఖరి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలం, మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని,జ్యూట్ బ్యాగులు పర్యావరణహితమైనవని మంచిర్యాల జిల్లా డిఆర్డిఏ పిడి కిషన్ అన్నారు. గురువారం జన్నారం పట్టణంలోని ఐకెపి కార్యాలయంలో మహిళలకు, యువతులు ఏర్పాటు చేసిన జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, యువతలు స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పథంలో పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి,పలు శాఖల అధికారులు,శిక్షణ అభ్యర్థులు పాల్గొన్నారు.

## వడ్డేమాన్ లో ఈనెల 30న శనేశ్వర స్వామి వ్రతాలు, కార్తిక వనభోజనలు..



నాగర్ కర్నూల్ నవంబర్ 28(వుదయం ప్రతినిధి) జిల్లాలోని బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో శ్రీసార్థసప్త జేష్ట మాత సమేత శనీశ్వర దేవాలయంలో ఈనెల 30న కార్తీకశనివారం మాస శివరాత్రి నాడు ఉదయం 10గంటలకు సామూహిక శనేశ్వర స్వామి వ్రతాలు,కార్తీక వనభోజనాలు,శనీశ్వర స్వామికి సామూహిక తిలతైల అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు శనేశ్వర ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమటం విశ్వనాథ శాస్త్రి తెలిపారు. కార్తీక మాసం చివరి శనివారము చతుర్దశి అమావాస్య తిథి ఉండడంతో శని గ్రదోష నివారణకు శనేశ్వర వ్రతాలు చేయడం విశేష ఫలితాన్నిస్తుందన్నారు. భక్తులు తమవెంట రెండు టెంకాయలు,పూలు, పండ్లు,తెచ్చుకోవాలని, 257 రూపాయల50 పైసలు రుసుము చెల్లించాలని, ఆలయానికి 9గంటల వరకు చేరుకోవాలనివారు సూచించారు. భక్తులకు స్నానానికి,త్రాగుటకు నీటి వసతి,అనంతరం మధ్యాహ్నం భోజన వసతి ఉన్నట్లు తెలిపారు. వ్రతంలో పాల్గొనే భక్తులు 9440231325, 8186821212 సెల్ నంబర్లో సంప్రదించాలన్నారు.

## పశుగణన సర్వే ఆకస్మిక తనిఖీ కిసాన్ క్రెడిట్ కార్డు పై రివ్యూ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 28(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలోని అన్నారం మహాదేవపూర్ సూరారం గ్రామాలలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పశుగణన సర్వే ను గురువారం జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డా. అసోద కుమారస్వామి ఆకస్మికంగా తనిఖీ చేసి కిసాన్ క్రెడిట్ కార్డుల పై రివ్యూ నిర్వహించారు ముందుగా పశుగణనకు సంబంధించిన పోస్టర్లను స్థానిక పశువైద్యశాలలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా లెక్క ల మాదిరిగానే పశు సంవర్ధక శాఖ పశు గణన కార్యక్ర మాన్ని చేపడుతోందని. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశుసంపద అత్యంత కీలకం అని అన్నారు మానవ జీవన శైలిలో శాస్త్ర సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించినప్పటికీ అధిక శాతం వ్యవసాయ అనుబంధ రంగంతో జీవనోపాధి పొందుతున్న అంశాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ప్రతి ఐదేళ్లకోసారి పశువుల గణన చేపడుతోంది. దీనికి అనుగుణంగా 21వ అఖిల భారత పశు గణన ఈ నెల 25 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు మూడు నెలల పాటు ఈ కార్యక్రమం మండల పరిధిలో కొనసాగనుందని అన్నారు లైవ్ స్టాక్ సెన్సస్ పేరిట ప్రత్యేక పోర్టల్, ప్రత్యేక యాప్‌లో వివరాల నమోదు చేయాల్సి ఉంటుందని దానిలో భాగంగా రెవెన్యూ గ్రామం యూనిట్‌గా సర్వే చేయడం జరుగుతుందని అన్నారు. మండలంలో 7 మంది ఎన్యుమరేటర్ల గుర్తించి వారి పని తీరును మండల పశువైద్య అదికారి పర్యవేక్షణలో పశువైద్య సిబ్బంది, గోపాల మిత్రలు క్షేత్రస్థాయిలో ప్రతి పాడి రైతు కుటుంబం వద్దకు వెళ్లి పశుగణన కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు పలు అంశాలపై ఆరా తీసి వివరాలను ప్రత్యేక యాప్‌లో. తెల్లజాతి పశువులు, నల్లజాతి పశువుల తోపాటు గొర్రెలు, మేకలు, పందులు, కుక్కలు, కోళ్లు, ఇళ్లు పెంపుడు పశువులన్నింటి వివరాలు నమోదు చేస్తారు. ఆ రైతు పేరు, ఇంటి నంబర్, ఫోన్ నంబర్, పశువుల వివరాలతో పాటు వాటి వయస్సు ఇతరత్రా వివరాలను డిజిటలైజేష న్ ద్వారా పోర్టల్‌లో నమోదు చేస్తారు అని వెల్లడించారు మండలంలో జరుగుతున్న పశు గణన సర్వే తో పశుసంపద డేటాను క్షేత్ర స్థాయిలో సేకరించాలని సూచించారు. అలాగే పశువుల యజమానులు కూడా పశువుల గణనకు వచ్చే అధికారులకు పూర్తి సమాచారం అందించి సహకరించాలని ఆయన కోరారు. ఈ గణనతో పశువుల లెక్క పక్కాగా తేలనుంది. దీనిని ఆధారంగా చేసుకుని సంబం ధిత వ్యాక్సిన్లు, ప్రభుత్వ సబ్సిడీ దానా తదితర వాటిపై ప్రభుత్వాలు సులభంగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే కిసాన్ క్రెడిట్ కార్డ్ అవకాశాన్ని పాడి రైతులు ఉపయోగించుకోవాలని రైతులతో ముఖాముఖి నిర్వహించి తెలియపరచడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి డా.రాజబాబు గౌడ్, సిబ్బంది హరి నాయక్, కళ్యాణ్, నాగభూషణం మరియు లక్ష్మణ్ పాల్గొన్నారు.

## టీ.ఎస్.ఎస్.డబ్ల్యూ.జే.ఏ రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలి



పెద్దపల్లి జిల్లా ,నవంబర్28(వుదయం ప్రతినిధి): తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు కట్కూరి మల్లేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఈ అసోసియేషన్ స్థాపించామని తెలిపారు. మహాసభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహా, దనసరి అనసూయ (సీతక్క), ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, ఇతర ఎస్సీ, ఎస్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారని తెలిపారు. తెలంగాణలోని అన్ని జిల్లాల జర్నలిస్టులు ఈ మహాసభలో పాల్గొని సంఘబలం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాదేపురం గంగారాం, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిరాజ్, గైని భూమేష్ పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లా సీనియర్ మహిళా కబడ్డీ జట్టు ఎన్నికల్



గద్వాల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి)జిల్లా కబడ్డీ అసోసియేషన్(అడహక్) ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా సీనియర్ మహిళా కబడ్డీ సెలక్షన్ ట్రయల్స్ ను గురువారం తేరుమైదానం గద్వాల యందు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కన్వీనర్ అబ్రహం, జిల్లా అడహక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అడహక్ కబడ్డీ అసోసియేషన్ చైర్మెన్ స్నిగ్ధరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా డికె. స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూకబడ్డీ క్రీడా అనేది శారీరక, మానసిక సమన్వయానికి సంబంధించిన క్రీడా అని జోగులాంబ గద్వాల జిల్లాకు జాతీయ స్థాయిలో పేరు తీసుకు వచ్చిన క్రీడాకారిణిలు మన దగ్గర ఉండడం మనకు గర్వకారణం అన్నారు. ఇప్పుడు జరగబోయే సెలక్షన్ ట్రయల్స్ లో చక్కటి ప్రదర్శనను కనబరిచి రాష్ట్రస్థాయిలో మన జిల్లా కు పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కృష్ణవేణి, రామాంజనేయులు, బండల పద్మావతి వెంకట్రాములు, ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ విజయ్, కౌన్సిలర్ బండల పాండు, పి డి నగేష్, రాజారెడ్డి, జిల్లా అడహక్ కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు తిరుపతి, రజినీ కాంత్, సర్వేశ్వర్ రెడ్డి, కొత్త సురేష్, రాజశేఖర్, మంజునాథ్, పి ఈ టీ లు రాధ, రేష్మ, శాంతి, మోహన్ బాబు, దౌదర్పల్లి రాము, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు, మహిళా క్రీడాకారిణిలు పాల్గొన్నారు.


## కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు.

### జుక్కల్ ఎమ్మెల్యేతో రాజీ పడను మాజీ ఎమ్మెల్యే షిండే.



వుదయం(ప్రతినిది) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావుతో కాంప్రమైజ్ అయ్యానంటూఈ మధ్య సోషల్ మీడియాలో ప్రచారం జరుగు తోందని.. నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు అలా జరగబోదని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే అన్నారు. బిచ్కుందలోని ఆయన నివాసంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ కు చెందిన సొంత కార్యకర్తలే ఇటీవల గాంధీభవన్ కు వెళ్లి ఎమ్మెల్యేపై అవినీతి ఆరోపణలు చేశారన్నారు. 15ఏళ్ల పాటు తాను ఎమ్మెల్యేగా ఉన్నానని.. ఎవరినైనా నయా పైసా అడిగినట్లు వినిపించిందా అని ప్రశ్నించారు. ఎన్నికల అఫిడవిట్లో ఉన్న దానికంటే ఒక్క రూపాయి ఎక్కువ నా వద్ద ఉంటే మీకే రాసి ఇచ్చేస్తానని సవాల్ విసిరారు. జనవరి 8న కోర్టులో పిటిషన్ వేశానని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతా రావు ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు రికార్డులో బీసీ అని ఉందని, ఎస్సీ కాదని. సంవత్సరంలోపు సుప్రీంకోర్టు తీర్పు వెలువడాల్సి ఉందన్నారు. న్యాయంపై నాకు విశ్వాసం, నమ్మకం ఉందని పేర్కొన్నారు. అంతేకానీ కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ బిచ్కుంద మండలా ధ్యక్షుడు వెంకటరావ్ దేశాయ్ సొసైటీ ఛైర్మన్ బాలు నాయకులు హన్మాండ్లు, మహేశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## పెద్దరాతిపల్లిలో ఈనెల 30న సివిల్ రైట్ డే, అంటరానితనం నిర్మూలన కార్యక్రమం



పెద్దపల్లి జిల్లా:కాల్వ శ్రీరాంపూర్ మండలం, నవంబర్ 27: (వుదయం) ప్రతినిధీబీపెద్దరాతిపల్లి గ్రామంలో ఈనెల 30 శనివారం సివిల్ రైట్ డే సందర్భంగా అంటరానితనం నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తాసిల్దార్ ఎం.డి. వకిల్ తెలిపారు. గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సమాజంలో అసమానతలను తొలగించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరై దాని విజయవంతానికి సహకరించాలన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు.

విభజనలు, వివక్షలు లేకుండా సమానత్వానికి నాంది పలకడం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అనుబంధ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన పెంచి, ఆచరణలో మార్పు తీసుకురావడానికి చర్యలు చేపట్టాల్సిన బాధ్యత అందరిదీ అని తాసిల్దార్ తెలిపారు.

## దేశిటిక్యాల యుపిఎస్ పాఠశాలకు డ్యూయల్ డెస్క్ బెంచీల వితరణ.



నాగర్ కర్నూల్ నవంబర్ 28(వుదయం ప్రతినిధి) జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని దేశిటిక్యాల యుపిఎస్ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన దూరెడ్డి లక్ష్మారెడ్డి దంపతులు తన తండ్రి కీర్తిశేషులు ధూ రెడ్డి జంగి రెడ్డి జ్ఞాపకార్థం పాఠశాలకు 28 డ్యూయల్ డెస్క్ బెంచీలను విద్యార్థులకు అనుకూలంగా కూర్చొని విద్య అభ్యసించాలని వారి జ్ఞాపకార్థం వితరణ చేసినట్లు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు శారద గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులందరూ చలో మహబూబ్నగర్ కార్యక్రమం విజయవంతం చేయాలి



పెద్దపల్లి జిల్లా: కాల్వ శ్రీరాంపూర్ మండలం, నవంబర్ 27:(వుదయం) ప్రతినిధివ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, రైతులందరూ నవంబర్ 28 నుంచి 30 వరకు మహబూబ్ నగర్‌లో నిర్వహించే చలో మహబూబ్నగర్ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రైతుల పండుగ తెలంగాణ పండుగ అని, ఈరోజు తెలంగాణ దాన్యం ఉత్పత్తిలో దేశంలో అగ్రగామిగా ఉందని చెప్పారు. అర్హులైన రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసి ప్రభుత్వం వారికి మేలు చేసిందన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రదర్శనలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు తెలుసుకొని వాటిని అమలు చేసి అధిక ఉత్పత్తి, తక్కువ ఖర్చుతో నాణ్యమైన పంటలు పండించాలన్నారు.

శ్రీరాంపూర్ మార్కెట్ పరిధిలో 30 ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేశామని, సన్న రకానికి క్వింటాల్‌కు రూ. 500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. మార్కెట్ ఆదాయం 2023–24లో రూ. 147.98 లక్షలు, ఈ సంవత్సరం ఇప్పటివరకు రూ. 50.38 లక్షలుగా వసూలు చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, డైరెక్టర్లు ఎనగంటి రవి, దాగేటి రామచంద్రం, పిఎసిఎస్ డైరెక్టర్ గజనవేణ సదయ్య, మార్కెట్ కార్యదర్శి ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి

వర్ధన్నపేట, నవంబర్ 28(ఏ.ఎం.ఎస్): కాజీపేట మండలం డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మాలల సింహగర్జన సభ జరుగునని, ఈ సభను విజయవంతం చేయాలని గురువారం మడికొండ అంబేద్కర్ విగ్రహం దగ్గర గడపగడపకు ప్రచారం చేసిన సంఘం అధ్యక్షుడు ఏడబోయిన ప్రభాకర్. ఈ కార్యక్రమంలో అంకేశ్వరపు కుమారస్వామి, మద్దెల చంద్రమౌళి, నెలికంటి వెంకటేష్, మద్దెల కుమార్, వంగాల శరత్, దాసరి వీరేష్, మూల నవీన్, గుండాల రమేష్ పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి వేడుకలు...

–తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో గురువారం మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు కృష్ణారావు జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే కుల వ్యతిరేక సంఘ సంస్కర్త గొప్ప రచయిత అని అన్నారు పూలే అంటరానితనం నిర్మూలన కోసం పని చేశాడన్నారు అణగారిన ప్రజలకు సమాన హక్కులను సాధించడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి పూలే అని జువ్వాడి కృష్ణారావు కొనియాడారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యాకల నర్సయ్య ఎం ఏ నయిం పోతుగంటిశంకర్ గౌడ్ చిట్యాల లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రమేష్ తెడ్డు విజయ్ పసుల కృష్ణ ప్రసాద్ సదుల వెంకటస్వామి బోయిని నాగరాజ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## టీబీసీ జేఏసీ సీనియర్ సిటీజన్స్ ఆధ్వర్యంలో పూలే వర్ధంతి వేడుకలు...



కోరుట్ల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) టీబీసీ జేఏసీ తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు నిర్వహించారు గురువారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా సమావేశ మందిరంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు సందర్భంగా టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో టీబీసీ జేఏసి సీనియర్ సిటీజన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయా సంఘాల ప్రతినిధులు నివాళులర్పించారు పది మంది నిరుపేద వృద్ధులకు చలికాలం దృష్ట్యా స్వేటర్లు దుప్పట్లు అందించారు అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పదేళ్ళ నుంచి బీసీ సంఘాలు ఉద్యమిస్తున్నా కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పార్లమెంట్ లో పెట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ లకు అట్రాసిటీ చట్టం వర్తింపజేయాలని బీసీ లకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు పూలే స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ వర్గాలకు సామాజిక న్యాయం అందేలా చూడాలని కోరారు ఈకార్యక్రమంలో టీబీసీ జేఏసి ఉపాధ్యక్షులు సింగం భాస్కర్ సీనియర్ సిటీజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వి ప్రకాష్ రావు పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షులు హన్మంత్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్ ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ జర్నలిస్టు దూడం శ్రీశైలం బీసీ జేఏసి జిల్లా అధ్యక్షులు కొండ లక్ష్మణ్ మహిళా జేఏసీ జిల్లా నాయకురాళ్ళు కస్తూరి శ్రీమంజరి గంగం జలజ వివిధ సంఘాల ప్రతినిధులు పి అశోక్ రావు సత్యనారాయణ యాకూబ్ కిషన్ రావు సూర్యనారాయణ విఠల్ గంగాధర్ బక్కశెట్టి లక్ష్మి విజయ సింగం పద్మ తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలి...

–పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్




కోరుట్ల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లను ఆదయ పన్ను నుంచి మినహాయించాలని పాత పెన్షన్ పథకంలో పునరుద్ధరణకు పి పిఎఫ్ ఆర్ డి ఎ చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు గురువారం తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న పలు సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని కోరుతూ తీర్మానం చేశారు అనంతరం కేంద్రం పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలనే డిమాండ్లపై హరి అశోక్ కుమార్ ప్రసంగించారు ఈనెల 20 నుంచి డిసెంబర్ 26 వరకు కొనసాగానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో గౌరవ వృత్తిగా ప్రతినెల రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ పై ఆదాయపు పనులు రద్దు చేయాలన్నారు పదవి విరమణ చేసిన ఉద్యోగులను ఉపాధ్యాయులను ఆదాయపు పన్నుంచి మినహాయింపు చెయ్యాలని కోరుతూ తమ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా ప్రధానమంత్రి కేంద్ర ఆర్థిక మంత్రిలకు పోస్ట్ కార్డుల ద్వారా వినదులు రాసి పంపిస్తున్నామన్నారు ఢిల్లీ వెళ్లి పలు మార్లు జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేసి కేంద్ర మంత్రులను కలిసి ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరామన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పెన్షనర్స్ డివిజన్ శాఖ అధ్యక్షులు పద్మ శివానందం కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్ కోశాధికారి నల్లా లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు ఎండి సైపోద్దీన్ జిల్లా సహాయ అధ్యక్షులు పిసి హన్మంత రెడ్డి వేల్ముల ప్రకాష్ రావు చిలుక గంగారం సావితలి రాజయ్య మల్లయ్య లక్ష్మీకాంతం శ్రీరాములు కథలాపూర్ మేడిపల్లి కోరుట్ల మండలాల పెన్షనర్ల ప్రతినిధులు పాల్గొన్నారు

## గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం....

–సంవత్సరం గడపక ముందే 51 మంది విద్యార్థుల ప్రాణాలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం...

–ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసన రాస్తారోకో...



కోరుట్ల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) అఖిల భారత విద్యార్థి పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అఖిలభారత విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద గురుకుల పాఠశాల విద్యార్థుల ఆత్మహత్యలను నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా పలువురు ఏబీవీపీ నేతలు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి కాకముందే ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి గురుకుల పాఠశాలల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వివిధ హోదా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ నబీ సోదరుడు మొహమ్మద్ అక్బర్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మరణించగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం గ్రామ శాఖ అధ్యక్షులు భార్గవ్ చిట్టిబాబు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కటుకం రాజేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యాగ గంగాధర్ సయ్యద్ బూత్ ఎన్రోలర్ రాజేందర్ బరకం గంగాధర్ మహమ్మద్ నజీర్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ బక్కన్న వెంకటాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రసద్ పాషా రహీం నజీర్ పంబాల ప్రవీణ్ అజ్జు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టిసి ఉద్యోగులు కుటుంబ సభ్యులతో కార్తీక మాసం వనభోజనాలు...



కోరుట్ల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల డిపో గ్యారేజ్ లో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు ఆర్టీసీ ఉద్యోగులు సంస్థకు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో కలిసి వనభోజన కార్యక్రమాన్ని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించారు అందులో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఆఫీస్ ట్రాఫిక్ గ్యారేజ్ సూపర్డెంట్లు సూపర్వైజర్లు సెక్యూరిటీ సిబ్బంది తదితరులు వనభోజన కార్యక్రమానికి హాజరయ్యారు

## రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత ప్రాణదాత కటుకం గణేష్ కు సన్మానం



కోరుట్ల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ నేషనల్ హాకర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన అవార్డు గ్రహీత కటుకం గణేష్ స్కూల్ చిరు సన్మాన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ నేటి కాలంలో వివిధ రోగాలకు పాల్పడుతున్న వారికి రక్తదానం ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు రక్తదాన ఉద్యమాన్ని చేపట్టి కోరుట్ల పట్టణ పేరు ప్రఖ్యాతులను నలుమూలల వ్యాపింపజేసిన గొప్ప వ్యక్తి గణేష్ అని మునుముందు మరెన్నో కార్యక్రమాలు చేపట్టి ఇంకా మెరుగైన సేవలు అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో నేషనల్ హాకర్ ఫెడరేషన్ అధ్యక్షులు షాహిద్ మొహమ్మద్ షేక్ ఉపాధ్యక్షులు అబ్దుల్ ముసవీర్ ఎండి అహ్మద్ శ్రీనివాస్ జ్ఞానేశ్వర్ జాను తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని అభినందించిన చెదలు సత్యనారాయణ



కోరుట్ల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం గురువారం స్థానిక ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని అభినందించారు నూతన పాలకవర్గాన్ని నియమించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు నాయకులుగా ఎదగాలని ఇది మంచి అవకాశం అన్నారు వారు నాయకులుగా ఎదిగి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

నవంబర్ 28భూపాలపల్లి వుదయం ప్రతినిధి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండల కేంద్రానికి చెందిన లింగమల్ల రమాదేవి నారాయణల కుమారుడు లింగమల్ల కౌశిక్ రామ్ హాకీంపేట లోని తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నారు. ఇటీవల నిర్వహించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపికలను నిర్వహించగా రన్నింగ్ విభాగంలో అత్యంత ప్రతిభతో విజయం సాధించి వంచిర్యాలలో



జరగబోయే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్టు అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పూతల సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బోస్ గారు. గోపాల్. రఘువీర్ . పసుల రవి. రాంబాబు అభినందించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ...

–జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



మేట్ పల్లి నవంబర్ 28 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట కుస్తాపూర్ గ్రామాల్లో పాక్స్ ఐకెపి సెంటర్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాటర్ ఏ విధంగా ఉంది ఎలక్ట్రానిక్ కాంటాలను ప్యాడి క్లీనర్ మిషన్ పనిచేసే విధానం పరిశీలించారు ట్యాబ్ డేటా ఎంట్రీ వేగవంతం పెంచాలని రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు ధాన్యం ఎంతవరకు కొనుగోలు చేశారు ఇంకా ఎంతవరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలాగే సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ఇస్తున్న 500 బోనస్ ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాలో బోనస్ ను జమ చేయాలని అలాగే మిగతా రైతులకు ప్రభుత్వ సెంటర్ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ వేగవంతంగా రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ డిఆర్డిఓ రఘువరన్ తహసిల్దార్ సివిల్ సప్లై అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మెగా జాబ్ మేళా ను యువత సద్వినియోగం చేసుకోవాలి...

–జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

–నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళా...

–50 కంపెనీల సహాయంతో ఐటి నాన్ ఐటీ బ్యాంకింగ్ ఫార్మసీ మొదలు రంగాలలో 2000 పైగా ఉద్యోగ అవకాశాలు...



కోరుట్ల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీ రంగంలో ఉపాధి ఉద్యోగ అవకాశాల్ని కల్పించేందుకు డిసెంబర్ 11వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో మెగా జాబ్ మేలను జిల్లా పోలీస్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు ఈ యొక్క జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించారు ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే పోలీస్ శాఖ ఆద్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఇందులో 50 వరకు ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలు రానున్న ఈ జాబ్ మేళా ద్వారా సుమారు 2000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలను నిర్వహించడం జరుగుతుందన్నారు ఇంటర్వ్యూల అనంతరం నియామక పత్రాలు అందజేస్తారని ఉత్సాహవంతులైన యువతీ యువకులు ఈ యొక్క జాబ్ అండ్ వీసా మేళా ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు అర్హులైన యువతీ యువకులు పూర్తి వివరాలను క్యూ ఆర్ కోడ్ ద్వారా స్వయంగా సమర్పించి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు ఏమైనా సందేహాలు ఉంటే సంబధిత పోలీస్ స్టేషన్ లో సంప్రదించగలరు ఇట్టి జాబ్ మేళాలో అధిక సంఖ్యలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎస్పీ సూచించారు ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు డిఎస్పిలు రవీంద్ర కుమార్ రఘు చందర్ రాములు ఆర్ఐ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ...

–జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్





మేట్ పల్లి నవంబర్ 28 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను గురువారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు తరగతి గదులను వంటశాలలను స్టోర్ రూమ్ను తనిఖీ చేశారు ఫుడ్ ప్రాసెసింగ్ విధానాన్ని పరిశీలించారు నాణ్యమైన భోజనం పరిసరాల పరిశుభ్రత విద్యార్థుల ఆరోగ్యం గురించి తగు సలహాలు సూచనలు అందించారు భోజనం రోజువారి మెనూ ప్రకారం అందించాలని ఆదేశించారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం మెయిన్ గేట్ కోసం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా కలెక్టర్ వెంటనే స్పందించి కావలసిన ఎస్టిమేషన్ సిద్ధం చేయాలని ఆర్డీవోను ఆదేశించారు పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని టాయిలెట్లను సానిటేషన్ చేయించాలని విద్యార్థులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు పాఠశాల నిర్వహణలో కానీ భోజన ఏర్పాట్లలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ జిల్లా విద్యాధికారి డిఈఓ రామ్ తాహసిల్దార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి...

–జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

–పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచన...

–గంజాయి రవాణా విక్రయాల పై ప్రత్యేక నిఘా ఉంచాలి...

–ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించే నిబంధనను అమలు చేయాలి...

కోరుట్ల నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) నేర విచారణ నేర నిరూపణ సమర్థవంతంగా చేయడం ద్వారానే నిందితులకు కోర్టు ద్వారా శిక్షపడే అవకాశం ఉంటుందని చాలా రోజుల నుండి పెండింగ్ లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరత గతిన పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా కృషి చేయాలని జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ సూచించారు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటి వరకు నమోదైన కేసులలో నాన్గ్రేవ్ కేసులు గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు వివరించారు జిల్లాల రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు వాహన తనిఖీలు నిర్వహించాలని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాలపై నిఘా ఉంచారని వారిపై కేసులు నమోదు చేయాలన్నారు రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచిక బోర్డు లు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని సూచించారు ప్రమాదాల నివారణలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించే నిబంధనలను అమలు చేయాలని సూచించారు రౌడీ హిస్టరీ సీడ్స్ ఉన్న వారిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు

## కోతుల దాడిలో గాయపడ్డ స్వీట్ హౌజ్ యజమాని



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 28(వుదయం ప్రతినిధి) కోతుల దాడిలో స్వీట్ హౌజ్ యజమాని గాయపడిన సంఘటన జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. స్వీట్ హౌస్ యజమాని విక్రమ్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం స్వీట్హౌస్లో పనులు చేసుకుంటూ ఉండగా ఒక్కసారిగా కోతుల గుంపు వచ్చి మీద పడడంతో పడిపోయిన విక్రమ్ సింగ్ నడవలేని పరిస్థితిలో ఉండడంతో గమనించిన స్థానికులు మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ పరీక్ష నిర్వహించిన వైద్యులు కాలు ఫ్రాక్చర్ అయిందని ప్రధమ చికిత్స అనంతరం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ వైద్యులు చికిత్స అందించి విశ్రాంతి తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు ప్రతిరోజు కోతులతో దినదిన గండంగా బ్రతుకుతున్నామని దీంతోపాటు రోజు ఏదో ఒక వస్తువు నష్టం జరుగుతుందని,వెంటనే సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రజలకు కోతుల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

## నర్సంపేట టిఆర్ఎస్ యు మండల కమిటీ ఎన్నిక.



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 28. నర్సంపేట మండల తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి సమావేశం జరిగింది. ఈ యొక్క సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి అనేక ఉద్యమాలలో కష్ట నష్టాలకు ఓర్చి ఉద్యమాలు చేసిన ఉద్యమకారులు టిఆర్ఎస్యు కమిటీ ని ఏర్పాటు చేయడంలో భాగంగా నర్సంపేట టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు మచ్చిక నర్సయ్య గౌడ్ (ఉద్యమకారుల డివిజన్ బాధ్యులు) అదే విధంగా తెరాస మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి దార్ల రమాదేవి పులిగిల్ల యాదగిరి పట్టణ అధ్యక్షులు అప్పాల సుదర్శన్ మెడిద శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో నర్సంపేట మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నర్సంపేట మండల కమిటీ అధ్యక్షులు జమాండ్ల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ను ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా దార్ల రమాదేవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిపిస్టోలో పెట్టిన ఉద్యమకారుల హామీలను తక్షణమే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, జార్కండ్ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఉద్యమ కారులకు నెలకు 25 వేల రూపాయల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి చాంద్ పాషా కోతి చలం, కృష్ణ, ఎండి.జాఫర్, పెరుమాండ్ల కట్ట స్వామి, జాటో భీమ్లా నాయక్, తనుగుల సుధాకర్, బానోత్ లక్ష్మణ్, గాదగోని రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పశు వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ



మెదక్, ( 2024 నవంబర్ 28 వుదయం ప్రతినిధి : నిజాంపేట మండల కేంద్రంలోని పశు వైద్యశాలను గురువారం మెదక్ జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి అనంతరం ఆసుపత్రి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించాలని సూచించారు.

పశువులకు గడ్డి కొరత లేకుండా పెంచేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ మౌనిక పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

పాలకుర్తి, నవంబర్ 28(ఎ.ఎం.ఎస్): జనగామ జిల్లా పాలకుర్తి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలని గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట చేసే గదిని పరిశీలించి మెనూకి సరిపడా వంట సామాను ఉందా లేదా చూసి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ మెనూ ప్రకారం ఆహారం పెడుతున్నారా లేదా అని వాకబు చేశారు.

## గురుకుల విద్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్..



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 28 (వుదయం ప్రతినిధి)సుజాతనగర్ వేపలగడ్డలోని వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయ ప్రాంగణం, వంటగదులు, విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. కలిగే ఇతర ఇబ్బందులను గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు తాత్కాలిక భవనంలో గురుకుల విద్యాలయాన్ని ఏర్పాటు చేశామని పక్కా గృహం చేపట్టాలని కలెక్టర్ కు తెలుపగా వారం రోజుల్లో గురుకుల విద్యాలయానికి బిల్డింగ్ తోపాటు కావలసిన ఇతర సదుపాయాల ప్రతిపాదనలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం సుజాతనగర్ లోని జిన్నింగ్ మిల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పత్తిలో తేమశాతం,రేటు వంటి కొనుగోలు విధానాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అధికారులు సమకూరుస్తున్న వసతులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు, గురుకుల విద్యాలయ ప్రిన్సిపల్ బ్యూలారాణి, ఏవో నర్మద, రైతులు పాల్గొన్నారు...

## రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- రైతు పండుగను విజయవంతం చేయాలి
- కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలి
- సన్నాలకి 500 రూపాయల బోనస్ తో రైతుల హర్షం
- త్వరలోనే రైతులకు రైతు భరోసా
- ఎఎంసి చైర్మన్ చిలుముల.లావణ్య లక్ష్మణ్





ధర్మపురి,నవంబర్ 28(వుదయం విలేఖరి)రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,

గ్రామాల్లో దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధర సన్నాలకు 500 రూపాయల బోనస్ ను పొందాలని ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ పేర్కొన్నారు. ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటిలో గురువారం మార్కెట్ కమిటి చైర్ పర్సన్ శ్రీమతి చిలుముల లావణ్య లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రైతు పండగ కార్యక్రమమాన్ని అమిస్తాపూర్, మహబూబ్ నగర్ జిల్లా లో ఈ నెల 28,29,30 తేదీలలో వ్యవసాయ ప్రదర్శనలు మరియు 30వ తేది సాయంత్రం 4.00 గం.లకు రైతు పంగడ మహాసభ నిర్వహించబడునని ఈ మహా సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని రైతులు ఈ మహా సభని విజయవంతం చేయాలనీ సూచించారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలో ప్రథమ స్థానంలో తెలంగాణ ఉందని, నీయోజికవర్గంలో ఇప్పటికే 80 శాతం రైతులకు ఇప్పటికే ఋణ మాఫీ ని ప్రభుత్వం చేసిందని మిగిలిన 20 శాతం రైతులకు ఋణ మాఫీ చేయడానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారనీ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మాత్రమే రైతులు తమ ధాన్యాన్ని విక్రయి%శీ%చాలని ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్నరకలకు రూ.,500 బోనస్ కూడా రైతులకు ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు.రైతులు దళారులకు నమ్మి మోసపోవద్దని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని. రైతు భరోస కూడా త్వరలో జమ చేయడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని రైతుల సంక్షేమం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం సాయ శక్తుల కృషి చేస్తుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సంబంధిత అధికారులు పని చేయాలని తెలిపారు.

అనంతరం మార్కెట్ కమిటిలో పని చేస్తున్న హమలిలకు మరియు చాట వారికి యునిఫాంలు దుస్తులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, పాలకవర్గ సభ్యులు గంధం రాజయ్య, వాంకుదోత్ గీతాంజలి, ఎండీ.రఫియోద్దీన్,ఎన్నం మధుకర్ రెడ్డి,ఏనుగు జోగి రెడ్డి,రామడుగు రవి, దైతా శ్రీనివాస్, మార్కెట్ కార్యదర్శి మైలారపు భూమన్న సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

**న్యాయ అవగాహనా సదస్సులో**
**అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి మిథున్ తేజ**




అలంపూర్ నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) అలంపూర్ తాలూకా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి మిథున్ తేజ ఆధ్వర్యంలో మండలములోని బుక్కాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం న్యాయ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్జి మిథున్ తేజ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల కదలికలను పాఠశాలలో గమనిస్తూ ఉండాలని తెలిపారు.

న్యాయవాదులు మాట్లాడుతూ రాజ్యాంగంలో ప్రతి వ్యక్తి సమాజంలో ఎలా బతకాలో సూచించబడిందని తెలిపారు. విద్యార్థి దశ నుండి రాజ్యాంగం కలిపించిన మౌలిక సూత్రాల పట్ల అవగాహన ఉండాలని కోరారు. అనంతరం జడ్జి గారిని శాలువాతో సత్కరించారు. ఉపాధ్యాయులు తమపాఠశాలలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్, న్యాయవాదులు తిమ్మారెడ్డి, శ్రీధర్ రెడ్డి, నాగరాజు యాదవ్, గజేందర్ గౌడ్, ఆంజనేయులు, శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ జగత్తు లో ప్రాణకోటిని ప్రేమించమని చెప్పేదే భగద్గీత.

**పరమాత్మకు ఎవరు ఇష్టం చెప్పేదే గీతా సారం. ధర్మాచార్య రంగనాథ స్వామి పిలుపు.**




నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 28. నర్సంపేట మండలం ఉప్పరపల్లి గ్రామం శివాలయం లో కార్తీక మాసం పూరస్కరించుకొని 3 వ రోజు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు తిరుమల తిరుపతి దేవస్థానములు చేపట్టిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భగవద్గీత విశిష్టత మానవ మనుగడ పై భక్తులనుద్దేశించి ఉపన్యాసకులు ధర్మాచార్య తిరుమల తిరుపతి దేవస్థానం బాధ్యులు దాస్యం రంగనాథ స్వామి ప్రవచనం చెప్పారు. జీవుడు సుఖర్మ చెయ్యాలని కోరికలతో జీవుడు ఉన్న క్రమం సరికాదని కోరికలు త్యజించాలని ధర్మార్థ కామ మోక్షములు తెలుసుకొని ఉ%శీ%డాలని ప్రాణకోటిని ప్రేమించమని చెప్పేదే భగద్గీత అని అన్నారు. అభ్యున్నతికి దొదపడేదే గీత అని చెప్పి ముగించారు. అనంతరం గ్రామస్థులచే ఆంజనేయ భక్త మండలి భజన పారాయణం చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ ఉడుగుల. వేణు సభ్యులు మహిళలు చిన్నారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులు సత్తా చాటాలి

**సగర సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు**



నాగర్ కర్నూల్ నవంబర్ 28(వుదయం ప్రతినిధి)రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సగర కులస్తులు సత్తా చాటాలని సగర సంగం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. గురువారంనాగర్ కర్నూల్ జిల్లా సగర ఉప్పర సంగం మండల కమిటీలను నాగర్ కర్నూల్ జిల్లా సగర సంగం జిల్లా అధ్యక్షుడు గట్టు శీను ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నాగర్ కర్నూల్ మండలం అధ్యక్షుడు చిలక పర్వతయ్య ,బిజినపల్లి మండల అధ్యక్షుడు గా రాజేష్ , బిజినపల్లి టౌన్ అధ్యక్షుడు గా రాకేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా జనవరిలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలో పాల్గొని సగరల యొక్క గుర్తింపును ముందుకు తీసుకెళ్లాలని జిల్లా అధ్యక్షుడు గట్టు శీను అన్నారు. అదేవిధంగా సగరులో రాజకీయ చైతన్యం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ టౌన్ అధ్యక్షుడు బాలు, సూరంపల్లి సుధాకర్, కొమ్ముల వెంకటయ్య, సుధాకర్, వా విలాల లక్ష్మయ్య, అత్తినారపు వెంకటేష్, కొమ్ముల సత్యనారాయణ, అతినారపు బంగారయ్య, స్వామి సాగర్ తదితర సగర బంధువులు పాల్గొనడం జరిగింది

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు.



నవంబర్ 28 భూపాలపల్లి వుదయం ప్రతినిధి.జయశంకర్ భూపాలపల్లి జిల్లాటేకుమట్ల మండల కేంద్రంలో సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు,సంఘసేవకుడు మహాత్మా జ్యోతిబాపూలే గారి 134వ వర్ధంతి వేడుకలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కోటగిరి సతీష్ గౌడ్ నాయకులతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు.ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన గొప్ప నాయకుడు పూలే అని అన్నారు. లికాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రగతి భవన్ పేరు మర్చి మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ గా నామకరణం చేసి పూలే ఆశయాలను కొనసాగిస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్.జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్.మాజీ ఎంపీటీసీలు నంగీ రవి. పెరుమా%శీ%డ్ల మొగిలి.మండల నాయకులు కోయల చిరంజీవి.ఎలాబొయిన రాజేందర్.వంగ నరేష్.కోరే చందు.మండల యూత్ అధ్యక్షుడు నూనేటి రమేష్ తో పాటు నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి.

**నర్సంపేట వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన ఎంసీపీఐ ( యు ) బృందం.**
**రైతుల వరి ధాన్యం కొనుగోళ్ళలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన మిల్లర్లు , అధికారులు.**



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 28.వరి ధాన్యం కొనుగోళ్ళను త్వరితగతిన వేగవంతం చేయాలని ఎం సి పి ఐ (యు ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగ సుధా, నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్ ను ఎం సిపిఐ( యు ) నాయకులతో కలిసి సందర్శించి రైతుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్డి కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలరోజుల నుండి మార్కెట్లో ధాన్యాన్ని పోసుకున్న రైతులకు ఇప్పటివరకు కొనుగోళ్లు చేపట్టడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు తేమ పేరుతో కొనుగోళ్లు నిలిపివేత మరోవైపు గన్ని బస్తాల కొరతతో కొనుగోలు చేపట్టడం లేదని రైతులు వాపోయారు. అదేవిధంగా ప్రకృతి వైపరీత్యాల వల్ల వర్షాలు సంభవిస్తే ధాన్యాన్ని కాపాడుకోవడానికి టార్పాలిన్ పరదాలు కూడా అందుబాటులో లేవని రైతులు ఆవేదన చెందుతున్నారని వారు చెప్పారు. రైతుల శ్రమను దోపిడీ చేసుకోవడం అధికారులు మానుకోవాలని వారు హితవు పలికారు. తక్షణమే ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి మాశుక్, బైరబోయిన నరసన్న, గణిపాక బిందు, ఎండి పాషా, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 6న వరంగల్ నగరంలో జరిగే జన సభ విజయవంతం చేయండి.

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్.**




భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాకతీయ ప్రెస్ క్లబ్ లో జన సభను విజయవంతం చేయాలని కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది.
ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపంకర్ భట్టాచార్య కేంద్ర కమిటీ సభ్యులు నైనాలశెట్టి మూర్తి రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజు హాజరవుతున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ... మూడవసారి అధికారంలోకి వచ్చినటువంటి బిజెపి ప్రభుత్వం తన పాసిస్ట్ చర్యలను తీవ్రతం చేస్తా ఉంది ప్రజా తీర్పును గౌరవించకుండా రాజ్యాంగాన్ని అప హాస్య పాలు చేస్తుంది ప్రజల హక్కులను ప్రజాస్వామ్యాన్ని ప్రజలకు నిరాకరిస్తుంది ప్రజాస్వామ్య భావ ప్రకటన స్వేచ్ఛ పతన స్థాయిలో ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి రాజ్యాంగ స్ఫూర్తి విరుద్ధంగా రాష్ట్ర హక్కులను కాలరాస్తున్నారు ఒకే దేశం ఒక ఎన్నికంటూ జమిలి పేరుతో ప్రజలను దృష్టి మళ్లిస్తుంది హిందూ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం కోసం ప్రయత్నాలను మమ్మురం చేస్తా ఉంది హిందుత్వ ఏజెండాను అమలు చేస్తున్నారు పెరుగుతున్నధరలను నిరుద్యోగాన్ని ప్రజా సంక్షేమాన్ని విస్మరించారుదేశ సంపదను ఆదాని అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అభివృద్ధి పేరుతో దోచిపెడతా ఉంది ఆదివాసీలు దళితులు మైనార్టీ ప్రజానీకంపై దాడులు పరంపర కొనసాగుతుంది అంతకులను విడుదల చేస్తూ సత్కారాలు సన్మానాలు చేస్తా ఉంది సంబరాలు చేస్తూ మరోవైపు హక్కుల కార్యకర్తలను ఉద్యమకారులను క్రూర చట్టాల కింద జైల్లో పెడుతున్నారు ఫాసిస్ట్ శక్తులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదు గత ప్రభుత్వ విధానాలను అనుసరిస్తుంది ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి నిరుపేదలకు దక్కాలని సంగిడిత అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ జనసభకు అధిక సంఖ్యలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పట్టణ కార్యదర్శి చంద్రగిరి శంకర్ ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి శీలపాక నరేష్ నియోజకవర్గ ఇన్చార్జి చంద్రగిరి ఉదయ్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కన్నూరి డానియల్ నీలాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతి రావు పూలే గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



అలంపూర్ నవంబర్ 28 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలల తో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు పూలే సంఘసంస్కర్త భారతదేశంలో మహిళలకు చదువు లేని కాలంలో తన భార్యకు చదువు చెప్పి మొట్టమొదటిగా భారత దేశంలో బాలికలకు పాఠశాల నెలకొల్పాడు. ఈయన సత్యశోధక్ అనే సంస్థను స్థాపించి దేశంలోని అనేకమైన సంఘసంస్కరనలు చేశాడు. ఈయన వెనుకబడిన కులాల్లో పుట్టి బడుగు, బలహీన వర్గాలకు, దళితులకు, అంటరాని వారికి అనేకమైన సేవలుచేసి, అంటరానితనం విడనాడాలని ఇతర కులాలను చిన్నచూపుతో చూడకూడదని అగ్రవర్ణాలతో ఆనాడే విభేదించారు. ఈయన బాటలో మనందరం నడవాల్సిన బాధ్యత ఉందని మన వారసత్వానికి ఈయన స్ఫూర్తిని తెలియజేయాలని అప్పుడే ఈ దేశంలో సమాజం పట్ల అవగాహన కలిగి ఉంటారని వక్తలు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, ప్రజాస్వామికవాదులు, వివిధ పార్టీల ప్రతినిధులు, పట్టణంలోని ప్రముఖులు పాల్గొన్నారు.

# చదువే చెరుగని ఆస్తి.

**మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ.**
**ఆర్థిక పరిస్థితులు విద్య అడ్డు కాదు.**
**ఎమ్మార్వో ఫణి కుమార్.**
**విద్య తోటే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, చదువే చెరగని ఆస్తి అని చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అన్నారు.**

చెన్నరావుపేట ,నవంబర్28(వుదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండల కేంద్రంలో కస్తూరిబా బాలికల హాస్టల్లో 300 మంది విద్యార్థులకు లికలామ్స్ ఫౌండేషన్ ఉప్పరపల్లి వారు అందే యాదగిరి-లావణ్య, మమ్మద్ హాఫీజ్,మమ్మద్ నజియా బేగం వారి సహకారంతో దుప్పట్లు పంపిణీ చేశారు .లి

లిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎమ్మార్వో ఫణి కుమార్, ఎంపీడీవో శ్రీవాణి, ఏంఈవో బైరి సరళ, ఎస్సై రాకేష్ రెడ్డి హాజరయ్యారుఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులకు దూరమవుతున్నారని ఉద్దేశంతో ప్రభుత్వాలు కస్తూర్బా స్కూల్ ప్రారంభించారని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సమన్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు, ఎన్ని ఆస్తులు అంతస్తులు ఉన్నా అవి చిరకాలం ఉండవని విద్యనే ఎల్లప్పుడూ మనకు సహకారంగా ఉంటుందని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ఫణి కుమార్ మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితులు విద్యకు అడ్డు కాదని, వీధిలైట్లకింద కూర్చుని చదివి





ఉన్నత స్థాయికి ఎదిగిన ఏపీజే అబ్దుల్ కలాం గారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.లి

లిదుప్పట్ల దాత:- అందే యాదగిరి-లావణ్య(%ఖూా%) మాట్లాడుతూ విద్యతోటే సమాజంలో గౌరవ మర్యాద దక్కుతాయని, విద్య తోటే సమాజంలో మంచిగుర్తింపు సాధ్యమవుతుందని, ఉన్నతమైన ఆశయాలను సాధించాలంటే విద్య ప్రధానమని ఆయన అన్నారు, విద్య పరంగా నా నుండి ఎల్లవేళలా మీకు సహకారం ఉంటుందని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.లి లిఈ కార్యక్రమంలో కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మిట్టపల్లి జ్యోతి, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి భాష మియా, పరికి మధుకర్, మరో దాత మహమ్మద్ హాఫీజ్, లీగల్ అడ్వైజర్ ఊడుగుల రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యు ఓ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నర్మెట యాదగిరి,బొమ్మెర యాలాద్రి, కలామ్స్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు పోగుల అశోక్, కోశాధికారి హనుమాన్ల రాజేందర్, పెల్లి ప్రభాకర్ ఊడుగుల రాజ్ కుమార్, మరియు ఉపాధ్యాయురాలు రాజలక్ష్మి విజేత,రజిత, షాహిన,కవిత,సప్న,భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 5లోగా ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలి

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**
**క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఇలా త్రిపాటితో మంత్రి రివ్యూ మీటింగ్**



నల్లగొండ నవంబర్ 28(వుదయం ప్రతినిధి): జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళను డిసెంబర్ 5లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ ఇలా త్రిపాటితో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిసెంబర్ 5 లోగా కొనుగోళ్ళను పూర్తి చేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి డబ్బులను వారి ఖాతాలో జమ చేయాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలో చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

# త్వరలో రైతులందరికీ రైతు భరోసా

**తెలంగాణ వ్యాప్తంగా రైతు సభలు**
**డిసెంబర్ 7 సీఎం చేతుల మీదుగా బ్రాహ్మణ వెల్లంల డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్, మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం**
**జిల్లాలో మిగిలిపోయిన ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం**
**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్లగొండ నవంబర్ 28(వుదయం ప్రతినిధి): త్వరలో రైతులందరికీ రైతు భరోసా డబ్బులను వారి ఖాతాలో జమ చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా గురువారం నల్లగొండలోని క్లాక్ టవర్ సెంటర్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా త్వరలో రైతు సభలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. డిసెంబర్ 7న బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు, నల్గొండలోని మెడికల్ కళాశాలకు సీఎం చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఎన్జీ కళాశాలలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు రిజర్వాయర్ ను ఇప్పటికే నింపడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాజెక్టుతో చుట్టుపక్కల గ్రామాలలో భూగర్భ జలాలు పెరగడంతో పాటు సాగు ఆయకట్టు పెరుగుతుందన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతో 18 సంవత్సరాల తన చిరకాల వాంఛ నెరబొరబోతుందని అన్నారు. రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో రైతులకు చెల్లిస్తామని స్పష్టం చేశారు.నల్గొండ పట్టణంలో రూ.110 కోట్లతో స్పెషల్ డెవలప్మెంట్ కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తోపాటు పలు అభివృద్ధి పనులు, రూ.40 కోట్లతో నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన, రూ.275 కోట్లతో నిర్మించిన మెడికల్ కళాశాల భవనాన్ని సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా పాత టౌన్ హాల్లో కొత్తగా జిల్లా గ్రంథాలయంకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. వీటితో పాటు రూ.100 కోట్లతో లతీఫ్ షాప్ దర్గా, బ్రహ్మంగారి గుట్ట ఘాట్ రోడ్డులకు శంకుస్థాపన చేయడానికి ఇప్పటికే ఆర్ అండ్ బి శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి ఎస్టిమేట్ వేయడం జరిగిందని వెల్లడించారు. వీలైతే వీటిని సీఎంతో శంకుస్థాపన చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డితో పాటు, ఎంపీ,ఎమ్మెల్యేలు పాల్గొంటారని పేర్కొన్నారు. శుక్రవారం సీఎం పర్యటనకు సంబంధించి ఖచ్చితమైన తేదీని ప్రకటించి చెబుతానని పేర్కొన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు అన్నిటిని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మూసితో ఎక్కువ నష్టపోయేది, అనారోగ్యం పాలయ్యేది నల్లగొండ జిల్లా ప్రజలేనని అన్నారు. మూసి ప్రక్షాళనతో న్యాయం జరుగుతుందన్నారు. ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గానికి సంబంధించి రెండు మిషన్లు త్వరలో జిల్లాకు చేరుకుంటాయని, 20 నెలల్లోనే సొరంగ మార్గాన్ని పూర్తి చేస్తామని అన్నారు. దీంతో ఎంఆర్పితో పని లేకుండా నీళ్లు వస్తాయని తెలిపారు.రూ.500 కు గ్యాస్ సిలిండర్ ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే
దేశంలో ఎక్కడలేని విధంగా రూ 500 కే గ్యాస్ సిలిండర్ ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. అదే విధంగా 200 యూనిట్ల కరెంటును కూడా ఉచితంగా ఇస్తున్నామని పేర్కొన్నారు. నెలకు రూ.300 కోట్లను భరిస్తూ మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు బిజెపి అధికారాల్లో ఉన్న రాష్ట్రాలలో ఎక్కడ కూడా అమలు కావడం లేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలలు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు.గత ప్రభుత్వం తెలంగాణను అప్పులపాలు చేయగా వాటిని భరిస్తూ పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు పోతున్నదన్నారు. రూ. 30 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్డు రూ .30 వేల కోట్లతో చేపట్టబోయే రీజినల్ రింగ్ రోడ్డు శంకుస్థాపనకు ప్రధాని మోడీ, కేంద్రమంత్రి గడ్కరీ ని కలిసి ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి, నిధుల కోసం కేంద్ర మంత్రులను కలవడం జరుగుతుందని వెల్లడించారు. హైదరాబాద్-విజయవాడ రోడ్డును కేంద్రమంత్రి గట్కరితో చర్చించి ఫైనల్ చేయడం జరుగుతుందన్నారు. నల్గొండ రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించి టెండర్లు పిలవడం జరిగిందని ,అవి కూడా త్వరలో పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.
ఈ విలేకరుల సమావేశ నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బుగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆనారోగ్యంతో బాధపడుతున్న మహిళ కుటుంబానికి మేమున్నాం.

**-మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తాం.**
**-సొసైటి అధ్యక్షుడు మూల మధూకర్ రెడ్డి**



**బయ్యారం(వుదయం ప్రతినిధి) నవంబర్ 28.**బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక గంగ బజారులోని నిరుపేద కుటుంబానికి చెందిన బట్టు రాందాస్ సతీమణి బట్టు రమ గత వారం రోజుల నుండి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతు ఖమ్మంలో ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ చేతిలో చిల్లి గవ్వ లేకుండా బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న బయ్యారం సొసైటి అధ్యక్షుడు మూల మధూకర్ రెడ్డి రమ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకువెళ్లాలని డాక్టర్లు సూచించడంతో బుధవారం ఖమ్మం ఆసుపత్రి నుండి మెరుగైన వైద్య సేవల కోసం నిమ్స్ కు తరలించినట్లు తెలిపారు.ఈ విషయంపై ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య కు జరిగిన విషయం తెలియచేయడంతో నిమ్స్ లోని వైద్యులతో మాట్లాడి ఆరోగ్య శ్రీ స్కీమ్ లో మెరుగైన చికిత్స అందించేందుకు సియం ద్వారా లెటర్ ఇప్పించినట్లు తెలిపారు.సొసైటి చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆదేశాలతో ఆనారోగ్యంతో బాధ పడుతున్న మహిళ ను పరామర్శించిన మండల కో ఆప్షన్ సభ్యులు బాబా ఆసుపత్రిలో పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని మహిళ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించినట్లు తెలిపారు.

# చైతన్య కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**–ఏఐఎస్ఎఫ్ జగిత్యాల సమితి**



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 28( వుదయం ): అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జగిత్యాల నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రామ్ నాయక్ గారిని ఏఐఎస్ఎఫ్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పలు విద్యారంగ సమస్యలపై వివరించ జగిత్యాల పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న చైతన్య కార్పొరేట్ పాఠశాలలు (కృష్ణ నగర్, నూర్ మజీద్) పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులను విభజించి టెక్నో, కరికులం, సి బ్యాచ్, ఐపీఎల్ అని వేరుచేసి పాఠాలు బోధిస్తూ కనీస బోర్డులు కూడా పెట్టలేదు పాఠశాల పేరుతో కనీస బోర్డు కూడా లేదు పర్మిషన్ లేకుండా హై స్కూల్ పేరుతో పాఠశాల నడిపిస్తున్నారు పైకి పిల్లలు ఎక్కాలంటే కనీస లిఫ్ట్ సౌకర్యం లేదు మూడు ఫ్లోర్లు ఉన్నాయి ఎక్కాలంటే విద్యార్థులు బుక్స్ మోసుకొని ఇబ్బంది పడుతున్నారు ఆదివారం%డ% సమయానికి మించి రాత్రి ప్రత్యేక తరగతులు కూడా నిర్వహిస్తున్నారు ఎంఈఓ భీమయ్య సార్ గారికి కూడా ఫిర్యాదు చేసాం కానీ ఇప్పటికీ స్పందన లేదు.తక్షణమే చైతన్య కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శులు నితిన్ మచ్చ, మంద రాకేష్, తోట రాజేష్ ప్రణయ్ నరేష్ ఫర్హాన్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ వికలాంగుల పోటీల్లో రాష్ట్రస్థాయి బహుమతిని సాధించిన జగిత్యాల జిల్లా వాసి



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 28 ( వుదయం ): అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా హైదరాబాదులో రాష్ట్రస్థాయి వికలాంగుల క్రీడా పోటీలలో జగిత్యాల జిల్లాకు చెందిన వికలాంగులు రాష్ట్రస్థాయి బహుమతులు గెలుచుకున్నారు. వికలాంగుల వయవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.శైలజ చేతుల మీదుగా బహుమతులు తీసుకోవడం జరిగింది. కోరుట్ల కు చెందిన బి. రజిని క్యారంలో రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి గెలుచుకున్నారు అదేవిధంగా జగిత్యాల జిల్లాకు వెల్గటూర్ చెందిన పవన్ కళ్యాణ్ రన్నింగ్ మరియు షాట్ పుట్ లో ద్వితీయ బహుమతి పొందారు వీరిని జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి అభినందించారు.ఈ సందర్భంగా వారిని కలెక్టర్ అభినందించారు. ఈ రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొన్నవారు చిర్నేని శ్రీనివాస్, అజ్గర్ ఖాన్, అట్లా రాము, రాజేందర్, సునీత, సాయి మరియు ఫీల్డ్ ఆఫీసర్ కొండయ్య, చంద్రమోహన్ పాల్గొన్నారు.

# డి ఈ ఓ కి "వింగ్స్ ఆఫ్ ఫైర్" పుస్తకం బహుకరణ

**–వన ప్రేమి డా "పులు సం. సాంబయ్య.**



కొత్తగూడ నవంబర్ 28(వుదయం ప్రతినిధి ):జనవిజ్ఞాన వేదిక వారి జిల్లా స్థాయి చెకుముకి సంబురాలకు మహబూబాబాద్ లోని రవి చంద్ర కన్వెన్షన్ హాల్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన తన గురువు మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి గౌరవ డాక్టర్ అంద్రు రవీందర్ రెడ్డికి "వింగ్స్ ఆఫ్ ఫైర్" అనే పుస్తకాన్ని, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య అందజేశారు. ఈ పుస్తకంలో డాక్టర్ ఏ పి జె అబ్దుల్ కలాం ఆటో బయోగ్రఫీ ఉంటుందని, అతడు బాల్యం నుండి, ఒక నిరుపేద, పెద్ద కుటుంబం నుండి, ఏ విధంగా ఒక పేపర్ బాయ్ నుండి ఉన్నత విద్యను అభ్యసించి చక్కటి నడవడిక మంచి మానవతా విలువలను కలిగి ఉండి, జాతీయ సమైక్యత భావాలను కలిగి ఉండి, ఎంతో కష్ట పడి, పలు యూనివర్సిటీల నుండి గౌరవ డాక్టరేట్స్ అందుకొని అంచలంచలుగా ఎదుగుతూ మిస్సయిల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా, భారత రాష్ట్రపతి గా ఈ భారతవనికి సేవలను అందించారు. అలాంటి గొప్ప వ్యక్తిత్వం గల మహానుభావుని ఆటో బయోగ్రఫీ ఎందరో విద్యార్థుకు, యువతకు స్ఫూర్తి దాయకం కావున ఈ పుస్తకాన్ని ప్రతి ఒక్కరు చదివి, విద్యార్థులకు వివరించాలన్నారు. ఈ వింగ్స్ అఫ్ ఫైర్ పుస్తకం ను బహుకరణ చేసిన వన ప్రేమి డాక్టర్ పులు సం సాంబయ్య ను డి ఈ ఓ డాక్టర్ అంద్రు రవీందర్ రెడ్డి అభినందించారు.

# పెండింగ్ కేసులను పరిష్కరించాలి

**–జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 28(వుదయం ప్రతినిధి)

జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో పోలీసు అధికారులకు ఎస్పి దిశానిర్దశం చేశారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ, తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల విచారణను త్వరగా పూర్తిచేసి చార్జ్‌షీట్ దాఖలు చేయాలన్నారు.ప్రతీ కేసుకు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, లక్ష్యం నిర్దేశించుకుని విధులు నిర్వహించాలన్నారు. దొంగతనాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, చోరీ కేసుల్లో అన్ని కోణాల్లో విచారణ చేసి చోరీలకు పాల్పడిన వారిని గుర్తించి, సొత్తును రాబట్టాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందించాలన్నారు.

కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిషేధిత గంజాయి, డ్రగ్స్, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్), ప్రమాదాల నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.ట్రాఫిక్ నియమాలకు విరుద్ద%శీ%గా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పి కిరణ్ ఖరే అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, జిల్లా పరిధిలోని సీఐ లు,ఎసైలు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాలు చరిత్రను మరచిపోకుండా చూడాలి

**–బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్.**

యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 28 వుదయం ప్రతినిధి : తెలంగాణ జాతిపిత గా కెసిఆర్ చేసిన త్యాగాలు, సాధన భవిష్యత్తు తరాలు మర్చిపోకుండా ప్రతి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు



విలవబడుతున్న పోరాటాలు, రాష్ట్ర చరిత్రను చూడాల్సిన బాధ్యత కార్యకర్తపై ఉందని సట్టు తిరుమలేష్ అన్నారు. గురువారం ఆయన రాజపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న దీక్ష దివస్ కార్యక్రమానికి తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజపేట మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో జరిగె ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తిరుమలేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో పదేళ్ల బాలిక మృతి

జన్నారం,నవంబర్ 28(వుదయం విలేఖరి) గుండెపోటుతో పదేళ్ల బాలిక మృతి చెందిన సంఘటన జన్నారం మండలంలోని రోటిగూడెం గ్రామంలో జరిగింది.ఆ గ్రామానికి చెందిన దిగుట్ల నాగరాజు–అనూష దంపతుల కుమార్తె దిగుట్ల సమన్వితకు గురువారం హఠాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. చిన్న వయసులో సమన్విత గుండెపోటుతో మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదం నింపింది.



# పాఠశాలలను ఆకస్మికతనికి నిర్వహించిన పర్సనల్ కలెక్టర్ బి ఎస్ లత



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 28( వుదయం ):

జిల్లాలోని పెగడపల్లి గ్రామము లోని జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ , అంగన్వాడి సెంటర్ మరియు ప్రాథమిక పాఠశాలను అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత తనిఖీ నిర్వహించారు ఆహార పదార్థాలు శుభ్రంగా ఉండేలా, పప్పు దినుసులు,బియ్యం, వంట సామాను నూనె మంచి నాణ్యమైన వస్తువులను తీసుకోవాలని విద్యార్థులు ఆరోగ్యముగా ఉండేలా చూడాలని అధికారులను సూచించారు జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత మేడం గారు వెంట మండల ఎమ్మార్వో సివిల్ సప్లై అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# రైతు పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

–రైతు పండుగకు భారీగా తరలిరావాలి

–ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి నవంబర్ 28 (వుద యం ప్రతినిధి ) రైతు పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు మహబూబ్నగర్ జిల్లా అమిస్తాపూర్ లో మూడు రోజులపాటు నిర్వహించే రైతు పండుగ ఉత్సవాలకు నియోజకవర్గం నుండి వేలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేరుస్తారని అభివృద్ధిని చూసి పూర్వలేక ప్రతిపక్షాలు సోషల్ మీడియా ద్వారా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ప్రజలు నమ్మవద్దని పేర్కొన్నారు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎమ్మెల్యేగా రెండు తుఫాన్ పనిచేసి కల్వకుర్తి అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని అందుకే ప్రజలు విస్మరించారని అన్నారు ఏది ఏమైనా కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి నా లక్ష్యం అని ఎమ్మెల్యే అన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, భూపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, సంజీవ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి,, మట్ట వెంకటేష్ గౌడ్, జంగయ్య యాదవ్,, రషీద్, శ్రీనివాస్, తోపాటు కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

–కొనుగోలు కేంద్రం పరిశీలన.

–డీఎస్ఓ కృష్ణయ్య.



ఖానాపురం నవంబర్ 28 వుదయం ప్రతినిధి. సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను డీఎస్ఓ కృష్ణయ్య సందర్శించారు. మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వరి ధాన్యము కొనుగోలు కేంద్రాన్ని డీఎస్ఓ సందర్శించి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వరి ధాన్యం తేమశాతం 17 కన్నా తక్కువ వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత కొనుగోలు ఇన్చార్జిలను ఆదేశించారు. ప్రతి రైతు వరి ధాన్యమును కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకువచ్చే ముందు ధాన్యాన్ని శుభ్రం చేసుకుని ఆరబోసుకొని కొనుగోలు కేంద్ర వద్దకు తీసుకురావాలని రైతులకు డీఎస్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి, డిటిసిఎస్ సంధ్యారాణి, సొసైటీ స్టాప్ అసిస్టెంట్ మేరుగు రాజు, సెంటర్ ఇన్చార్జిలు సిబ్బంది కడూగురి వినయ్, వీరేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణ ఆన్లైన్ సర్వే కేంద్రాలను పరిశీలించిన జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి.

–ఖానాపురం నవంబర్ 28 వుదయం ప్రతినిధి.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన కులగణ సర్వేకు సంబంధించిన డాటా నమోదు కేంద్రాలను జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జెడ్పి సిఈఓ మాట్లాడుతూ కులగనకు సంబంధించిన దాటాను ఆన్లైన్లో తప్పిదాలు లేకుండా డాటా ను ఆన్లైన్లో నమోదు చేయాలని సంబంధిత డాటా ను ఆన్లైన్లో నమోదు చేస్తున్న సిబ్బందికి తెలుపుతూ ఆన్లైన్ నమోదు దాటాను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, ఎంపీఓ సునీల్ కుమార్, సూపరిడెంట్ వెంకటేశ్వర్ రెడ్డి, డాటా నమోదు సిబ్బంది వీరమల్ల శశిధర్, రావుల రాజేందర్, తండా రమేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడి నుండి రిలీఫ్ కోసమే వన భోజనాలు

–జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత

–జగిత్యాల డిపోలో ఉల్లాసంగా ఉద్యోగుల ఆట, పాటలు




జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 28 ( వుదయం ) :ఆర్టీసీలో పనిచేసే డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికల్, ఇతర సిబ్బంది విధుల్లో భాగంగా నిత్యం ఒత్తిడికి లోనవుతారని దాన్నుండి రిలీఫ్ కోసం ఆర్టీసీ సంస్థ వినూత్న కార్యక్రమాలు చేపట్టిందని జగిత్యాల ఆర్టీసి డిపో మేనేజర్ జి. సునీత అన్నారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు గురువారం జగిత్యాల డిపోలో మేనేజర్ సునిత ఆధ్వర్యంలో డిపో ప్రాంగణంలో ఆర్టీసీ కార్మికులకు కార్తీకమాసం వన భోజన కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా ఆట, పాటల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎం సునీత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ఎండి ఆదేశాలతో అన్ని బస్ డిపోల్లో సిబ్బంది కోసం వనభోజన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. నిజ జీవిత%శీ%లో బిజీగా ఉంటూ ఒత్తిడికి లోనవుతున్న ఆర్టీసీ కార్మికులు కుటుంబ సభ్యులతో వనబోజనాల పేరిట ఒకచోట కలిసి భోజనం చేయడంతో పాటు కష్ట, సుఖాల గూర్చి చర్చించుకొవడం కొంత రిలీఫ్ ఇస్తుందని డీఎం పేర్కొన్నారు.కార్మికులతో పాటు మహిళా సిబ్బంది కూడా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆట, పాటలతో రోజంతా ఉల్లాసంగా గడిపారని ఆన్నారు.

ఇటువంటి కార్యక్రమాల ద్వారా మానసికొల్లాసం కలుగుతుందని రెట్టింపు ఉత్సాహంతో సిబ్బంది పనిచేస్తారని చెబుతూ పాల్గొన్న ప్రతి ఒక్కరికి డిఎం సునీత కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ కార్మికులకు డిఎం జి. సునీత స్వయంగా అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి డిపో మేనేజర్ శ్రీమతి జి. సునీత తో పాటు ట్రాఫిక్ సూపర్వైజర్ శ్రీనివాస్, ఆఫీస్ సూపర్డెంట్ జగదీశ్వరి, మెయింటెనెన్స్ ఇంచార్జ్ విజయ్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ శేఖర్, అద్దె బస్సుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు,ఆర్టీ ఏ సభ్యులు మాదాడి సుధాకర రావు,పట్టణ అద్దె బస్సుల అసోసియేషన్ అధ్యక్షులు రామారావు, కండక్టర్లు,డ్రైవర్లు, మెకానికల్, సెక్యూరిటీ, సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# రాజి మార్గమే రాజమార్గం

–జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

–ప్రధాన న్యాయమూర్తి బి.వి.నిర్మలా గీతాంబ




సంగెం నవంబర్ 28 వుదయం ప్రతినిధి: రాజి మార్గమే రాజ మార్గమని, ఒక కేసులో రాజు పడటం వల్ల ఇరువర్గాలు ఆ కేసులు గెలిచినట్లే అని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బివి నిర్మలగీతంభ అన్నారు. జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలానుసారం వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డిసెంబర్, 14వ తేదీ శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వి.బి.నిర్మలా గీతాంబ తెలిపారు.. జిల్లా న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో పోలీసు అధికారులు, ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ, బ్యాంకు అధికారులతో మరియు న్యాయవాదులతో వేర్వేరు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ పరిష్కరించదగిన కేసులను ఏళ్ల తరబడి పెండింగ్లో ఉంచకుండా ఇరువర్గాలు పరస్పర అవగాహనతో ముందుకొస్తే లోక్ అదరత్ ద్వారా కేసులు వెంటనే పరిష్కారం అవుతుందని తెలిపారు. రాజీ మార్గమే రాజమార్గం అని తెలిపారు. 14, డిసెంబర్,2024 శనివారం నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ, కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను, రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇన్సూరెన్స్ బ్యాంకు ,చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ- లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రీ-లిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ని సంప్రదించాలని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంక్, చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు ఏవైనా సలహాలు, సూచనలు అవసరమైనట్లయితే న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించి, ఉచిత సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ పట్ల వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు పోలీసులు, న్యాయవాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా తెలిపారు. పోలీసులతో నిర్వహించిన సమావేశంలో బాల్య వివాహాల నిర్మూలన, బాలల అక్రమ రవాణా మొదలగు అంశాలపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.జీవన్ గౌడ్ మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలత్ లో కేసులను మాఫీ చేసుకునుటకు కక్షిదారులకు మంచి సువర్ణ అవకాశం. అత్యధిక కేసుల పరిష్కారం కోసం కక్షిదారులను ఒత్తిడిలకు గురిచేయకుండా, అధిక సంఖ్యలో కేసుల పరిష్కారం కోసం మా వంతు కృషి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్, వరంగల్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు తీగల.జీవన్ గౌడ్, పోలీసు అధికారులు, వివిధ చిట్ ఫండ్ మేనేజర్లు, బ్యాంకు, ఇన్సూరెన్స్ సంబంధ అధికారులు, ఇన్సూరెన్స్ సంబంధ న్యాయవాదులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# అధ్యాపకులకు అభినందనలు!

హనుమకొండ, నవంబర్ 28(వుదయం జిల్లా ప్రతినిధి) :



తెలంగాణ ప్రభుత్వ కళాశాల టీచర్స్ అసోసియేషన్( టీ జీ సి టి ఏ) సంఘానికి జరిగిన ఎన్నికలలో హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా గెలుపొందిన డాక్టర్ డి సురేష్ బాబు, మహిళ కార్యదర్శిగా డాక్టర్ బి.సువర్ణ ఎన్నికయ్యారు. వీరిద్దరిని హనుమకొండ వడ్డేపల్లి పింగిలి కళాశాలలో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చంద్రమౌళి మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కార్యవర్గం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.